## క్లుప్తంగా

### టీటీడీ ఈవో ధర్మారెడ్డిని కలిసిన కలెక్టర్ లక్ష్మీశ



టీటీడీ ఉద్యోగుల ఇంటి స్థలాలపై చర్చిస్తున్న ఈవో ధర్మారెడ్డి, కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

**తిరుపతి(అలిపిరి):** తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం టీటీడీ పరిపాలనా భవనంలో ఈవో ధర్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీటీడీ ఉద్యోగుల ఇంటి స్థలాల విషయమై చర్చించారు. త్వరలోనే పూర్తిస్థాయిలో ఉద్యోగులకు పట్టాలు అందించేందుకు సహకరిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, జాయింట్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

### తిరుపతి పార్లమెంటరీ బీజేపీ కార్యదర్శిగా శేఖర్



శేఖర్

**తిరుపతి(అలిపిరి):** తిరుపతి పార్లమెంటరీ బీజేపీ కార్యదర్శిగా మలకుప్పం శేఖర్ నియమితులయ్యారు. ఇందుకు సహకరించిన తిరుపతి పార్లమెంటరీ అధ్యక్షుడు బెస్త చంద్రప్ప, రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి ముని సుబ్రమణ్యం, తిరుపతి అసెంబ్లీ కన్వీనర్ అజయ్‌కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

### హుండీ ఆదాయం రూ.7.84 లక్షలు



హుండీ లెక్కింపు చేపడుతున్న బ్యాంక్ సిబ్బంది, సాయి భక్తులు

**తిరుపతి కల్చరల్:** కొంకావీధిలోని సాయిబాబా మందిరంలో మంగళవారం చేపట్టిన హుండీ లెక్కింపు ద్వారా రూ.7,84,540 ఆదాయం లభించింది. శ్రీద్వారకామాయి శ్రీషిర్డీ సాయిబాబా సేవా సమాజ్ ఆధ్వర్యంలో మందిరంలో చేపట్టిన హుండీ లెక్కింపులో సాయిబాబా సేవా సమాజ్ గౌరవాధ్యక్షుడు మబ్బు దేవనారాయణరెడ్డి, కార్పొరేటర్ కుడితి సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, పి.విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, కార్యదర్శి మర్దం శివ, శ్రీను యాదవ్, రాజమణి అమ్మ, వెస్ట్ పోలీసులు, గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, సాయి భక్తులు పాల్గొన్నారు.

### నూతన వధువుకి ఎమ్మెల్యే పెళ్లి కానుక అందజేత



నూతన వధువుకి ఎమ్మెల్యే చెవిరెడ్డి పంపిన పెళ్లికానుకను అందజేస్తున్న నాయకులు

**తిరుపతి మంగళం:** చంద్రగిరి నియోజవర్గంలో నివాసం ఉంటూ వివాహం చేసుకునే నూతన వధూవరులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పెళ్లికానుక పంపడం ఆనవాయితీ. అందులో భాగంగా మంగళవారం మంగళం రణధీర్‌పురం గ్రామ పంచాయతీ బీటీఆర్‌కాలనీలో నివాసం ఉంటూ వివాహం చేసుకుంటున్న సంతోషి అనే నూతన వధువుకి ఎమ్మెల్యే చెవిరెడ్డి పంపిన బంగారు తాళిబొట్టు, వెండిమెట్టెలు, పట్టువస్త్రాలు, శ్రీవారి లడ్డూప్రసాదం, శుభాకాంక్షలతో కూడిన గ్రీటింగ్ కార్డును ఆ పంచాయతీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ, వార్డు మెంబర్లు మురళి, సురేంద్ర, సోమశేఖర్‌రెడ్డి, ఏపీఆర్‌వో రెడ్డప్ప అందజేశారు.

### తిరుమలలో వృద్ధుడి ఆత్మహత్య

**తిరుమల:** తమిళనాడుకు చెందిన వృద్ధుడు తిరుమలలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం సాయంత్రం వెలుగు చూసింది. తిరుమల టూటౌన్ ఎస్ఐ సాయినాథ్‌చౌదరి తెలిపిన వివరాలమేరకు.. తమిళనాడు రాష్ట్రం, విల్లుపురం జిల్లా, స్కందమంగళం, మిట్టమందగ పట్టి గ్రామానికి చెందిన దండపాణి(82) సోమవారం మధ్యాహ్నం రైలులో ఎక్కి తిరుపతికి చేరుకున్నారు. అనంతరం తిరుమలకు చేరుకుని స్థానిక జీఎన్‌సీ టోల్‌గేట్ సమీపంలోని విండ్ టర్బైన్ సమీపంలో విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అక్కడ నిర్వహణ సిబ్బంది గుర్తించి తిరుమల పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న టీటీడీ వీజీవో నందకిషోర్, టూటౌన్ ఎస్ఐ మృతుని ఆచూకీని గుర్తించారు. అనంతరం కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతుని సమీపంలో విషం బాటిల్స్‌ను గుర్తించారు. వాటిని తాగి ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని టీటీడీ అశ్విని ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యపై కేసును నమోదు చేసి పరిశీలిస్తున్నారు.

# భావితరాలకు బంగారు బాటలు

- ఉద్యోగాల కోసం యువత ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా ఐటీ హబ్
- నగర ప్రజల ఆత్మీయ సమావేశంలో
- భూమన అభినయ్‌రెడ్డి



కొర్లగుంటలో నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

**తిరుపతి మంగళం:** రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి ఓట్లు వేసి ఆశీర్వదిస్తే భావితరాలకు బంగారు బాటలు వేస్తానని డిప్యూటీ మేయర్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి హామీ ఇచ్చారు. తిరుపతి కొర్లగుంటలో నాయీబ్రాహ్మణులు, యూత్‌హాస్టల్లో ఎంఆర్‌పల్లి నాయకులు నిర్వహించిన ఆత్మీయ సమావేశాల్లో అభినయ్‌రెడ్డి పాల్గొని, మాట్లాడారు. తిరుపతి నియోజకవర్గంలో మూడు పర్యాయాలు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు ఎమ్మెల్యేలుగా ఉన్నా తిరుపతి అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. తాను డిప్యూటీ మేయర్‌గా రెండేళ్లలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సహకారంతో నగర అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. ఇరవయ్యేళ్లల్లో ఎవ్వరికీ సాధ్యం కాని అభివృద్ధిని చేసి చూపానన్నారు. మాస్టర్‌ప్లాన్ రోడ్లు నిర్మించేటప్పుడు అనేక ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్నికల సమయంలో ఓట్లు పడవని పలువురు హెచ్చరించినా అభివృద్ధే లక్ష్యంగా తిరుపతి నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. 22మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణంతో తిరుపతి నగరంలోని రహదారులు స్వర్ణధామంగా మారా యని సగర్వంగా చెప్పారు. వినాయకసాగర్, చెన్నారెడ్డి కాలనీలోని తరతరాల నాటి నీటి కుంటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. రానున్న రోజుల్లో తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా, అత్యంత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. నగర ప్రజలు కలలో కూడా ఊహించని విధంగా తిరుపతిని అభివృద్ధి చేశాకే తాను ప్రజల వద్దకు ధైర్యంగా వచ్చి ఓట్లు అడుగుతున్నానన్నారు. మాట చెప్పి మరిచిపోయే తత్వం తనది కాదన్న విషయం ఇప్పటికే నగర ప్రజలకు తెలిసిందన్నారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా, తిరుపతి ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము కానివ్వకుండా తిరుపతిని మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి మద్దతుగా ఉండి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.





సమావేశానికి హాజరైన అసోసియేషన్ నేతలు, ఫొటో గ్రాఫర్స్, డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డిని సన్మానిస్తున్న ఫొటో గ్రాఫర్లు

### ఫొటోగ్రాఫర్స్ సంక్షేమానికి కృషి చేస్తా...

**తిరుపతి కల్చరల్:** నిరంతరం ఫొటో గ్రఫీ వృత్తిలో శ్రమిస్తూ జీవనం సాగిస్తున్న ఫొటోగ్రాఫర్స్ సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని డెప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి స్పష్టం చేశారు. యూత్ హాస్టల్లో మంగళవారం తిరుపతి, తిరుమల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రసంగించారు. అసోసియేషన్ నేతలు, ఫొటోగ్రాఫర్ల ఆకాంక్ష మేరకు ఫొటో భవన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శివశంకర తిరుపతి, తిరుమల ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌రాజ్, కార్యదర్శి అమర్నాథ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎంఆర్.రాజు, సురేష్, సతీష్, రహంతుల్లా, హేమంత్, హరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పరేడ్‌లో తిరుపతి విద్యార్థులకు పసిడి పతకాలు



ఢిల్లీలో ప్రధాని మోదీ నుంచి బంగారు పతకం అందుకుంటున్న ఎన్‌సీసీ విద్యార్థి శ్రీశాంత్

**తిరుపతి సిటీ:** ఢిల్లీలో ఈ నెల 26వ తేదీన జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్న తిరుపతి ఎన్‌సీసీ విద్యార్థులు పసిడి పతకాలు సాధించారు. ఇందులో భాగంగా తిరుచానూరులో ఓ ప్రైవేటు స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎన్‌సీసీ విద్యార్థి శ్రీశాంత్ ఢిల్లీలో జరిగిన కవాతులో ప్రతిభ కనబరచినందుకుగాను ప్రధాని మోదీ స్వయంగా బంగారు పతకం అందజేశారు. అలాగే ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న జి.లోహిత్ హార్స్ రైడింగ్ హాక్స్ విభాగంలో పసిడి పతకం, హార్స్ జంపింగ్ విభాగంలో రజత పతకం, హార్స్ డ్రెసేజ్ విభాగంలో మరో రజత పతకం సాధించారు. అలాగే కళాశాలకు చెందిన ఎస్.చిట్టిష్ రావు వెటరన్ డ్రెసేజ్ పురుషుల విభాగంలో పసిడి పతకం అందుకున్నారు. వీరితో పాటు తిరుపతి ఎన్‌సీసీ క్యాంప్‌నకు చెందిన మరో పది మంది విద్యార్థులు సైతం పలు విభాగాల్లో పతకాలు సాధించారని ఎన్‌సీసీ అధికారులు తెలిపారు. మరి కొంత మంది ఢిల్లీ నుంచి రావాల్సిని ఉన్నందున్న ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో వీరిని అధికారులు ఘనంగా సన్మానించనున్నారు.

# జగనన్న వెంటే.. మేమంతా..



రంగంపేటలో గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

- సంక్షేమ సారథికి మరోసారి పట్టం కడదాం
- మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత జగనన్నదే..
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

**చంద్రగిరి:** నిరుపేద కుటుంబంలో పెద్ద కొడుకులా.. అక్కా చెల్లెళ్ల ఆర్థిక కష్టాలు తీర్చి మహిళలే మహారాణులు కావాలన్న లక్ష్యంతో పరిపాలిస్తున్న సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రగిరి మండలం ఎ.రంగంపేట పంచాయతీ పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపలో సంక్షేమ జాబితా అందించిన హర్షిత్‌రెడ్డి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ఒక్క జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలతో నిరుపేదలకు కోట్లాది రూపాయలు బటన్ నొక్కి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేసి తన పారదర్శక పాలనను చాటుకున్నారని స్పష్టం చేశారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనులను గుర్తించి వచ్చే ఎన్నికల్లో సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించి, వైఎస్ఆర్ సీపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమం అభివృద్ధి పనులను సమాంతరంగా చేసిన జగనన్నకు జనం అండగా నిలబడాలని కోరారు. తొలుత చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి ప్రతి గడపలో అపూర్వ స్వాగతం లభించింది. గ్రామంలో కులం, మతం ప్రాంతం, పార్టీ అన్న తేడా లేకుండా చెవిరెడ్డి అందించిన సాయంపై గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధికి అడ్డుపడడం భాను నైజం

- వైఎస్ఆర్‌సీపీ నేత పసుపులేటి సురేష్



మాట్లాడుతున్న వైఎస్ఆర్ సీపీ యువజన నేత పసుపులేటి సురేష్

**తిరుపతి కల్చరల్:** తిరుపతి అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకోవడంతోపాటు ఎక్కడి ఏ మంచి పని చేసినా పస లేని విమర్శలు చేస్తూ తద్వారా రాక్షసానందనం పొందడం బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి నైజంగా మారిందని వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం నేత పసుపులేటి సురేష్ విమర్శించారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో భానుప్రకాష్‌రెడ్డి విమర్శలపై మండిపడ్డారు. తిరుపతిలో జరిగే ప్రతి అభివృద్ధి పనికి అడ్డు తగులుతూ నగరానికి ఆయన శనిగా మారుతున్నారని అభివర్ణించారు. ప్రజలకు మేలు జరుగుతుంటే నిద్రపట్టక అడ్డుగోలుగా విమర్శలు చేస్తూ, టీటీడీని, నగర పాలక సంస్థను వాడుకుంటూ తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన అతను శ్రీవారిపైనున్న నమ్మకం, భక్తితో శ్రీవారి సేవ కల్పించాలని అభ్యర్థించారన్నారు. దీనిపై సైతం విమర్శలు చేస్తూ భానుప్రకాష్‌రెడ్డి కులమతాల మధ్య చిచ్చు పెట్టడం దుర్మార్గమన్నారు. భక్తి విశ్వాసాలు కలిగిన ఏ అన్య మతస్తుడైనా శ్రీవారి సేవ చేసుకోవడానికి అర్హులని టీటీడీకి చెందిన చట్టం చెబుతోందని తెలిపారు. అంతేకాక ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీటీడీ ధార్మిక సదస్సును నిర్వహించారని ఆరోపించడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. కేంద్రంలో ఎన్నికల తరుణంలో అయోధ్య రామాలయం ప్రారంభించారన్న విషయాన్ని ఆయన గుర్తించాలన్నారు. ఒకప్పుడు భానుప్రకాష్‌రెడ్డి ఆస్తులు ఎంత, ఇప్పుడు ఆయన ఆస్తులు ఎంతకు పెరిగాయో దీనిపై ఆయన శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తే లక్షల సంఖ్యలో ఓట్లు ఉన్నా రెండు వేలకు మించి ఆ పార్టీకి పడడం లేదంటే ప్రజల విశ్వాసం ఏపాటిదో వారు అర్థం చేసుకోవాలన్నారు. ఇలా ప్రతి విషయానికి అడ్డు తగిలితే రానున్న రోజులలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్, వైఎస్ఆర్ సీపీ నేతలు దూది శివ, మద్దాలి శేఖర్, ఆనంద్ ముద్రప్రసాద్, చిరంజీవి పాల్గొన్నారు.



### రథసప్తమికి ముమ్మర ఏర్పాట్లు

తిరుమలలో ఈనెల 16న జరగనున్న రథసప్తమిని పురస్కరించుకుని టీటీడీ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. మాడ వీధుల్లో భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేస్తోంది. అదే విధంగా రంగవల్లికలతో ఆలయ ప్రాంగణాన్ని చూడముచ్చటగా తీర్చిదిద్దుతోంది. – తిరుమల

# రాష్ట్రంలో సంక్షేమ వెలుగులు



మీ అభిమానం మరవలేనిది.. మహిళలకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అభివాదం



బుల్లెట్‌పై రాయలపురం నుంచి బైక్ ర్యాలీ



చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు



గంగుడుపల్లి సభలో మాట్లాడుతున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- మళ్లీ జగనన్నే సీఎం
- ప్రజాభిమానం, ఆదరణతోనే ఇది సాధ్యం
- ఎమ్మెల్యే చెవిరెడ్డి చొరవతో ప్రగతి పథంలో చంద్రగిరి పల్లెలు
- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

**తిరుపతి రూరల్/చంద్రగిరి:** రాష్ట్రంలో సంక్షేమ వెలుగులు నింపుతూ పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావడం ఖాయమని తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కట్టి సంక్షేమ ఫలాలు కొనసాగేలా ప్రజలు సంకల్పిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం చంద్రగిరి మండలంలో పిచ్చినాయుడుపల్లి, రాయలపురం, తొండవాడ, గంగుడుపల్లి, దోర్నకంబాల పంచాయతీలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మోహిత్‌రెడ్డికి ఆయా పంచాయతీల్లో పార్టీలకు అతీతంగా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. జై జగన్....జైజై చెవిరెడ్డి నినాదాలతో హోరెత్తించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు కేటాయించిన నిధుల జాబితా బోర్డులను ఆవిష్కరించారు. తొండవాడలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం భవనం, దోర్నకంబాలలో రూ.17.50 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం, రూ.25 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు 'మామా మామా జగన్ మామ చేస్తున్నాం.. నీకు వందనం.. బంగారు కొండయ్యా..మా జగన్ మామయ్య' పాటకు చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది.

**ఆరోగ్యం, ఆధునిక విద్యకు ప్రాధాన్యత**

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులుగా భావించి మెరుగైన విద్యను అందించేందుకు ఉపక్రమించారని, అందుకు నాడు–నేడు పథకం ద్వారా విద్యాలయాల ఆధునీకరణతో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మౌలిక వసతులు కల్పించారన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను విద్యార్థుల దరి చేరుస్తున్నారని కొనియాడారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా కానుక పేరుతో బడుగు బలహీన వర్గాలకు ఆపన్న హస్తం అందిస్తున్నారని తెలిపారు. గతంలో లేని విధంగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజలకు ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స అందజేస్తున్నట్లు తెలిపారు. పల్లె పల్లెలో ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, అందుబాటులోకి 108 అంబులెన్స్‌లు తీసుకొచ్చారని గుర్తు చేశారు. పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న యుద్ధంలో జగనన్నకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సామాజిక న్యాయం సాధ్యమన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించిన గొప్ప నాయకుడిగా.. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రజా సేవకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి**

చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిది రాజకీయాల్లోనే విలక్షణ శైలి అని, రాజకీయం అంటే ప్రజా సేవ అని, నియోజకవర్గంలోని ప్రతి ఇంటి ముంగిటకే సేవలను చేర్చిన ప్రజా సేవకుడు అంటూ తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమంతోపాటు ఆయన సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. నిరంతరం ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సేవ చేస్తూ.. తండ్రికి తగ్గ తనయుడిగా మీ అందరి నుంచి ప్రశంసలు అందుకుంటానని తెలియజేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుండగా, 40 వేల మెజారిటీ ఇచ్చి అభిమానం చూపిన ప్రజల రుణం తీర్చుకోవాలని భావించారన్నారు. ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి పండుగల సమయంలో, విపత్కర సమయంలోనూ అండగా నిలిచారన్నారు. వరదలు, కరోనా సమయాల్లో అందించిన సేవా కార్యక్రమాలతో పాటు నియోజకవర్గంలో జరిగే ప్రతి పెళ్లికి సొంత నిధులతో కానుకలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగనంత అభివృద్ధిని వందల కోట్లతో చంద్రగిరిలో జరిపించిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డికే దక్కుతుందన్నారు.

## క్లుప్తంగా

### టీటీడీ ఈవో ధర్మారెడ్డిని కలిసిన కలెక్టర్ లక్ష్మీశ



టీటీడీ ఉద్యోగుల ఇంటి స్థలాలపై చర్చిస్తున్న ఈవో ధర్మారెడ్డి, కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

తిరుపతి(అలిపిరి): తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం టీటీడీ పరిపాలనా భవనంలో ఈవో ధర్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీటీడీ ఉద్యోగుల ఇంటి స్థలాల విషయమై చర్చించారు. త్వరలోనే పూర్తిస్థాయిలో ఉద్యోగులకు పట్టాలు అందించేందుకు సహకరిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు.

### విద్యార్థులు రాసిన వర్క్ బుక్స్ సరిదిద్దాలి



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎంఈఓ-2 లింగయ్య

పాకాల: ప్రతీ రోజు విద్యార్థులు రాసిన వర్క్ బుక్స్‌ను ఆయా తరగతుల ఉపాధ్యాయులు సరిదిద్దాలని పాకాల ఎంఈఓ-2 లింగయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని పోలిశెట్టివారిపల్లి, ఉప్పరపల్లి పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు రాసిన వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్‌ను పరిశీలించారు. ప్రతీ రోజు పాఠం చెప్పిన తరువాత పాఠానికి సంబంధించిన ముఖ్య విషయాలను బోర్డుపై రాసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. హాజరును ప్రతీ రోజు యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, విద్యార్థులతో ప్రాజెక్ట్ వర్క్ చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

### చిన్నగొట్టిగల్లు తహసీల్దార్‌గా నాగరాజ



నాగరాజ

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండల తహసీల్దార్‌గా నాగరాజ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. రెవెన్యూ పరమైన ఆస్తుల పరిరక్షణకు సిబ్బందితో కలసి నిరంతర నిఘా ఉంటుందన్నారు.

### ఆర్సీపురం ఎంపీడీఓగా ప్రత్యూష



ప్రత్యూష

రామచంద్రాపురం: ఆర్సీపురం ఎంపీడీఓగా ప్రత్యూష మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపట్టిన బదిలీల్లో భాగంగా నెల్లూరుజిల్లా తోటపల్లి గూడూరు మండలం నుంచి ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న శ్రీనివాసులు ఓజిలి మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

### నూతన వధువుకి ఎమ్మెల్యే పెళ్లి కానుక అందజేత



నూతన వధువుకిఎమ్మెల్యే చెవిరెడ్డి పంపిన పెళ్లికానుకను అందజేస్తున్న నాయకులు

తిరుపతి మంగళం: చంద్రగిరి నియోజవర్గంలో నివాసం ఉంటూ వివాహం చేసుకునే నూతన వధూవరులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్, వైఎస్‌ఆర్ సీపీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పెళ్లికానుక పంపడం ఆనవాయితీ. అందులో భాగంగా మంగళవారం మంగళం రణధీర్‌పురం గ్రామ పంచాయతీ బీటీఆర్‌కాలనీలో నివాసం ఉంటూ వివాహం చేసుకుంటున్న సంతోషి అనే నూతన వధువుకి ఎమ్మెల్యే చెవిరెడ్డి పంపిన బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, పట్టువస్త్రాలు, శ్రీవారి లడ్డూప్రసాదం, శుభాకాంక్షలతో కూడిన గ్రీటింగ్ కార్డును ఆ పంచాయతీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ, వార్డు మెంబర్లు మురళి, సురేంద్ర, సోమశేఖర్‌రెడ్డి, ఏపీఆర్వో రెడ్డప్ప అందజేశారు.

### వైభవంగా ఏకాదశి ఉత్సవం

నారాయణవనం: మండల కేంద్రంలో టీటీడీ అనుబంధ ప్రముఖ శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఏకాదశిని పురస్కరిం చుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఉత్సవర్లు మాడ వీధి ఉత్సవంలో భక్తుల నుంచి హారతులు అందుకున్నారు. ఉదయం సుప్రభాత సేవతో ఆలయాన్ని తెరచి నిత్యపూజా కైంకర్యాలను నిర్వహించారు. ఏకాదశి గడియల్లో అర్చనలు చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి పూజలు చేశారు. ఉత్సవర్లను తిరుచ్చి వాహనంపై కొలువుదీర్చి, మాడవీధుల్లో ఊరేగించారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న ఉత్సవర్లకు ఆస్థానం నిర్వహించి నైవేద్య సమర్పణ చేశారు. ఆర్జితం అధికారి భరత్ ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# రాష్ట్రంలో సంక్షేమ వెలుగులు

- మళ్లీ జగనన్నే సీఎం
- ప్రజాభిమానం, ఆదరణతోనే ఇది సాధ్యం
- ఎమ్మెల్యే చెవిరెడ్డి చొరవతో ప్రగతి పథంలో చంద్రగిరి పల్లెలు
- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



మీ అభిమానం మరవలేనిది.. మహిళలకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అభివాదం



ఆత్మీయ నేతను భుజాలపైన ఎత్తుకుని..



చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

తిరుపతి రూరల్/చంద్రగిరి: రాష్ట్రంలో సంక్షేమ వెలుగులు నింపుతూ పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావడం ఖాయమని తుడా చైర్మన్, వైఎస్‌ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కట్టి సంక్షేమ ఫలాలు కొనసాగేలా ప్రజలు సంకల్పిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం చంద్రగిరి మండలంలో పిచ్చినాయుడుపల్లి, రాయలపురం, తొండవాడ, గంగుడుపల్లి, దోర్నకంబాల పంచాయతీలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మోహిత్‌రెడ్డికి ఆయా పంచాయతీల్లో పార్టీలకు అతీతంగా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. జై జగన్....జైజై చెవిరెడ్డి నినాదాలతో హోరెత్తించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు కేటాయించిన నిధుల జాబితా బోర్డులను ఆవిష్కరించారు. తొండవాడలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం భవనం, దోర్నకంబాలలో రూ.17.50 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం, రూ.25 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు 'మామా మామా జగన్ మామ చేస్తున్నాం .. నీకు వందనం.. బంగారు కొండయ్యా..మా జగన్ మామయ్య' పాటకు చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది.

**ఆరోగ్యం, ఆధునిక విద్యకు ప్రాధాన్యత**

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులుగా భావించి మెరుగైన విద్యను అందించేందుకు ఉపక్రమించారని, అందుకు నాడు-నేడు పథకం ద్వారా విద్యాలయాల ఆధునికీకరణతో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మౌలిక వసతులు కల్పించారన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను విద్యార్థుల దరి చేరుస్తున్నారని కొనియాడారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా కానుక పేరుతో బడుగు బలహీన వర్గాలకు ఆపన్న హస్తం అందిస్తున్నారని తెలిపారు. గతంలో లేని విధంగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజలకు ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స అందజేస్తున్నట్లు తెలిపారు. పల్లె పల్లెలో ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, అందుబాటులోకి 108 అంబులెన్స్‌లు తీసుకొచ్చారని గుర్తు చేశారు. పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న యుద్ధంలో జగనన్నకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సామాజిక న్యాయం సాధ్యమన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించిన గొప్ప నాయకుడిగా.. రాబోయే ఎన్నికల్లో వైఎస్‌ఆర్ సీపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రజా సేవకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి**

చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిది రాజకీయాల్లోనే విలక్షణ శైలి అని, రాజకీయం అంటే ప్రజా సేవ అని, నియోజకవర్గంలోని ప్రతి ఇంటి ముంగిటకే సేవ లను చేర్చిన ప్రజా సేవకుడు అంటూ తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమంతోపాటు ఆయన సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. నిరంతరం ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సేవ చేస్తూ.. తండ్రికి తగ్గ తనయుడిగా మీ అందరి నుంచి ప్రశంసలు అందుకుంటానని తెలియజేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుండగా, 40 వేల మెజారిటీ ఇచ్చి అభిమానం చూపిన ప్రజల రుణం తీర్చుకోవాలని భావించారన్నారు. ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి పండుగల సమయంలో, విపత్కర సమయంలోనూ అండగా నిలిచారన్నారు. వరదలు, కరోనా సమయాల్లో అందించిన సేవా కార్యక్రమాలతోపాటు నియోజకవర్గంలో జరిగే ప్రతి పెళ్లికి సొంత నిధులతో కానుకలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగనంత అభివృద్ధిని వందల కోట్లతో చంద్రగిరిలో జరిపించిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డికే దక్కుతుందన్నారు.

**ఇవీ పల్లెల్లో అభివృద్ధి ఫలాలు**

అభివృద్ధిలో ఆదర్శంగా చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీని తీర్చిదిద్దినట్లు మోహిత్‌రెడ్డి తెలిపారు. రాయలపురంలో రూ.7.94 కోట్లతో, పిచ్చినాయుడుపల్లిలో రూ.4.49 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ.21.18 కోట్ల సంక్షేమ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. ఇందులో వైఎస్‌ఆర్ పెన్షన్ కానుక కింద అత్యధికంగా 400 మంది లబ్ధిదారులకు రూ.4.60 కోట్లు, 589 మందికి వైఎస్‌ఆర్ ఆసరా కింద రూ.3.14 కోట్లు, అమ్మ ఒడి పథకం కింద 295 మందికి రూ.1.28 కోట్లు అందించినట్లు వెల్లడించారు.

- తొండవాడలో రూ.10.08 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, రూ. 20.75 కోట్ల సంక్షేమ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. పెన్షన్ కానుక కింద 445 మందికి రూ.4.97 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు.
- గంగుడుపల్లి పంచాయతీలో రూ.4.60 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అలాగే రూ. 14.35 కోట్ల సంక్షేమ నిధులు ప్రజల ఖాతాల్లో జమ చేశామని తెలియజేశారు.
- దోర్నకంబాల పంచాయతీలో రూ.4 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మస్తాన్, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నాగరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



బుల్లెట్‌పై రాయలపురం నుంచి బైక్ ర్యాలీ



గంగుడుపల్లి సభలో మాట్లాడుతున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

# జగనన్న వెంటే.. మేమంతా..

- సంక్షేమ సారథికి మరోసారి పట్టం కడదాం
- మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత జగనన్నదే..
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి



రంగంపేటలో గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: నిరుపేద కుటుంబంలో పెద్ద కొడుకులా.. అక్కా చెల్లెళ్ల ఆర్థిక కష్టాలు తీర్చి మహిళలే మహారాణులు కావాలన్న లక్ష్యంతో పరిపాలిస్తున్న సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రగిరి మండలం ఎ.రంగంపేట పంచాయతీ పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపలో సంక్షేమ జాబితా అందించిన హర్షిత్‌రెడ్డి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ఒక్క జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలతో నిరుపేదలకు కోట్లాది రూపాయలు బటన్ నొక్కి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేసి తన పారదర్శక పాలనను చాటుకున్నారని స్పష్టం చేశారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనులను గుర్తించి వచ్చే ఎన్నికల్లో సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించి, వైఎస్‌ఆర్ సీపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

సంక్షేమం అభివృద్ధి పనులను సమాంతరంగా చేసిన జగనన్నకు జనం అండగా నిలబడాలని కోరారు. తొలుత చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి ప్రతి గడపలో అపూర్వ స్వాగతం లభించింది. గ్రామంలో కులం, మతం ప్రాంతం, పార్టీ అన్న తేడా లేకుండా చెవిరెడ్డి అందించిన సాయంపై గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### హుండీ ఆదాయం రూ.7.84 లక్షలు

తిరుపతి కల్చరల్: కొంకావీధిలోని సాయిబాబా మందిరంలో మంగళవారం చేపట్టిన హుండీ లెక్కింపు ద్వారా రూ.7,84,540 ఆదాయం లభించింది. శ్రీద్వారకామాయి శ్రీషిర్డీ సాయిబాబా సేవా సమాజ్ ఆధ్వర్యంలో మందిరంలో చేపట్టిన హుండీ లెక్కింపులో సాయిబాబా సేవా సమాజ్ గౌరవాధ్యక్షుడు మబ్బు దేవనారాయణరెడ్డి, కార్పొరేటర్ కుడితి సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, పి.విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, కార్యదర్శి మర్దం శివ, శ్రీను యాదవ్, రాజమణి అమ్మ, వెస్ట్ పోలీసులు, గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, సాయి భక్తులు పాల్గొన్నారు.



హుండీ లెక్కింపు చేపడుతున్న బ్యాంక్ సిబ్బంది, సాయి భక్తులు

### జగనన్న హయాంలో మహిళలే మహారాణులు





వీఆర్ అగ్రహారం పల్లెబాటలో చెవిరెడ్డి మంజుల, మేదర వృత్తిదారుడి వద్ద ప్రచారం

- వీఆర్ అగ్రహారంలో పల్లెబాట
- హారతులతో స్వాగతం

భాకరాపేట: మహిళలను మహారాణులను చేసింది జగనన్నే అని చెవిరెడ్డి మంజుల పేర్కొన్నారు. మంగళవారం ఎర్రావారిపాళెం మండలం వీఆర్ అగ్రహారం పంచాయతీలో పల్లెబాట కార్యక్రమం జరిగింది. ప్రతి గడపలో ఆత్మీయ స్వాగతం లభించింది. పల్లెల ముంగిటకు రాగానే పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. జగనన్న సంక్షేమ ఫలాలు గురించి ఇంటింటా అడిగి తెలుసుకున్నారు. ఏ పథకం వచ్చినా వలంటీర్లు మా ఇంటికే వచ్చి ఇస్తున్నారని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పంపించే కానుకలు కూడా ప్రతి పండుగకు అందుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో గ్రామ వార్డు వలంటీర్ల పాత్ర సంతోషించదగ్గ విషయం అన్నారు. మహిళలకు సంక్షేమ పథకాలను అందించి వారి జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు. ఏ కుటుంబమైనా తమ గుండెలపై చెయ్యి వేసుకుని ధైర్యంగా నిలదొక్కుకునేందుకు సంక్షేమ ఫలాలు దోహదపడుతున్నాయన్నారు. చదువులు, ఆరోగ్యం, కుటుంబ పోషణ, వ్యవసాయానికి అవసరమైన అన్ని రకాల అవసరాలను ప్రభుత్వం గుర్తించి వారికి తోడుగా నిలబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెమ్మ, చెంగల్‌రెడ్డి, సర్పంచ్ రమణారెడ్డి, చెంగల్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, మదనమోహన్‌రెడ్డి, చంద్ర, నాగేశ్వరరావు, చలపతి, సుదర్శనరెడ్డి, శంకర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యం.. సాకారం

- సచివాలయాల ద్వారా ఇంటి ముందుకే పాలన

భాకరాపేట: గతంలో పింఛన్ కావాలన్నా, రేషన్ కావాలన్నా, ఇంటి పట్టాలు కావాలన్నా... సివిల్ సమస్యలకు సంబంధించిన పనులైనా.. వైద్యం కానీ... రెవెన్యూ కానీ.. భూములు సర్వే కాని... కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిందే.. తిరిగినా ఫలితం ఉండేది కాదు. తిరిగి తిరిగి అలసి పోయి చాలా మంది ప్రజలు వదులుకొని మన కర్మ అంటూ భాధా తప్త హృదయాలతో మిన్నుకుండి పోయేవారు.

**ఏ పనైనా ఇంటి వద్దకే...**

దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను తెచ్చింది. అవినీతికి కానీ, వివక్షతకు కానీ తావు ఇవ్వకూడదని పరిపాలన అన్నది ప్రజలకు చేరువ కావాలన్న ప్రధాన ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో దాదాపు 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500 సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. పింఛన్, రేషన్, ఇంటి పట్టాలు, సివిల్ పనులు, వైద్యం, ఆరోగ్యం, రెవెన్యూ, భూములు సర్వే, శిశు సంక్షేమం, డెయిరీ, పౌల్ట్రీ, ఇలాంటివి గ్రామ సచివాలయాల్లో అర్జీ పెట్టుకున్న 72 గంటల్లోనే సమస్యను పరిష్కరిస్తున్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య వ్యవస్థను రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారు.



సచివాలయం

| మండలం పేరు : | చిన్నగొట్టిగల్లు |
| --- | --- |
| సచివాలయాలు : | 10 |
| గ్రామ పంచాయతీలు : | 13 |
| మండల జనాభా : | 26080 |
| ఇళ్ల సంఖ్య : | 7892 |
| సచివాలయాల సిబ్బంది : | 84 |
| గ్రామ, వార్డు వాలంటీర్లు : | 166 |

**జగనన్న ప్రభుత్వంలోనే పింఛన్**



మాది చిన్నగొట్టిగల్లు నాకు కాళ్ల చేతులు అంగవైకల్యం పింఛన్ కోసం ధర్నా చేశాను. అయినా టీడీపీ ప్రభుత్వం పింఛన్ ఇవ్వలేదు. జగనన్న వచ్చినాక సచివాలయ వ్యవస్థ వచ్చిన తరువాత వలంటీర్లు మా ఇంటికి వచ్చి పింఛను రాసుకుని పోయి మంజూరు చేయించి మా ఇంటికే వచ్చి ఇచ్చారు. ఇది నేను నా జీవితంలో మరిచిపోలేని రోజు.

– ఖాదర్‌వల్లీ చిన్నగొట్టిగల్లు

**భూ రికార్డులు సచివాలయంలోనే....**



మండల కేంద్రానికి మా ఊరు 14 కిలోమీటర్లు దూరంలో ఉంది. మేము భూమికి సంబంధించిన భూ రికార్డులు కిలోమీటరు దూరంలో ఉన్న సచివాలయంలోనే దొరుకుతుంది. మేం పోలేనప్పుడు మా వలంటీర్‌కు చెబితే తీసుకొచ్చి మా ఇంటికే ఇస్తున్నారు. సచివాలయ సేవలతో పనులు వదులుకుని వెళ్లే పని తప్పింది.

– హేమంత్‌కుమార్‌రెడ్డి, బోడిరెడ్డిగారిపల్లె, చిట్టేచెర్ల పంచాయతీ

**అన్ని సర్టిఫికెట్లు మా ఊళ్లోనే తీసుకున్నాం...**



తిప్పిరెడ్డిగారిపల్లె పంచాయతీ టి.దళితవాడ మాది. సచివాలయ వ్యవస్థలో గ్రామ, వార్డు వలంటీర్లు వచ్చిన తరువాత మా పిల్లలకు కావాల్సిన సర్టిఫికెట్లు మా ఇంటికే తెచ్చి ఇస్తున్నారు. సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే చాలు వలంటీర్లు ద్వారా అందిస్తున్నారు.

– సుబ్రమణ్యం, తిప్పిరెడ్డిగారిపల్లె

**స్కూల్ పిల్లలకు తిప్పల్లేవు....**



స్కూల్ పిల్లలకు సచివాలయాలు వచ్చిన తరువాత తిప్పలు తప్పినాయి. సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకుంటే చాలు. ఏ కార్యాలయానికి వెళ్లాల్సిన పనిగాని, అధికారులు చుట్టూ తిరిగే పనిగాని లేదు. సర్టిఫికెట్ వలంటీర్ ద్వారా ఇంటికే తీసుకుని వచ్చి ఇస్తున్నారు.

– ప్రవీణ్‌కుమార్, విద్యార్థి సంఘ నాయకుడు, చిన్నగొట్టిగల్లు

### తిరుమలలో వృద్ధుడి ఆత్మహత్య

తిరుమల: తమిళనాడుకు చెందిన వృద్ధుడు తిరుమలలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం సాయంత్రం వెలుగు చూసింది. తిరుమల టూటౌన్ ఎస్ఐ సాయినాథ్‌చౌదరి తెలిపిన వివరాలమేరకు.. తమిళనాడు రాష్ట్రం, విల్లుపురం జిల్లా, స్కందమంగళం, మిట్టమందగ పట్టి గ్రామానికి చెందిన దండపాణి(82) సోమవారం మధ్యాహ్నం రైలులో ఎక్కి తిరుపతికి చేరుకున్నారు. అనంతరం తిరుమలకు చేరుకుని స్థానిక జీఎన్‌సీ టోల్‌గేట్ సమీపంలోని విండ్ టర్బైన్ సమీపంలో విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అక్కడ నిర్వహణ సిబ్బంది గుర్తించి తిరుమల పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న టీటీడీ వీజీవో నందకిషోర్, టూటౌన్ ఎస్ఐ మృతుని ఆచూకీని గుర్తించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుని సమీపంలో విషం బాటిల్స్‌ను గుర్తించారు. వాటిని తాగి ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని టీటీడీ అశ్విని ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యపై కేసును నమోదు చేసి పరిశీలిస్తున్నారు.

### రథసప్తమికి ముమ్మర ఏర్పాట్లు



తిరుమలలో ఈనెల 16న జరగనున్న రథసప్తమిని పురస్కరించుకుని టీటీడీ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. మాడ వీధుల్లో భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేస్తోంది. అదే విధంగా రంగవల్లికలతో ఆలయ ప్రాంగణాన్ని చూడముచ్చటగా తీర్చిదిద్దుతోంది. – తిరుమల